తెలుగు దినపత్రిక
# డైలీ రిపోర్ట్
DAILY REPORT



**చాలా సంతోషంగా ఉంది.. గేమ్ ఛేంజర్‌పై చిరంజీవి ఇంట్రెస్టింగ్ పోస్ట్**

రామ్ చరణ్ నటించిన గేమ్ ఛేంజర్ సినిమా జనవరి 10న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. శంకర్ డైరెక్షన్‌లో వచ్చిన ఈ సినిమా భారీ అంచనాల మధ్య రిలీజ్ అయింది. అయితే సినిమాకి సోషల్ మీడియాలో నెగెటివ్ టాక్ గట్టిగానే వచ్చింది. అయితే ఫ్యాన్స్ మాత్రం రామ్ చరణ్ యాక్టింగ్ చాలా బావుందని.. ముఖ్యంగా ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్ అదిరిపోయిందంటూ ఫీడ్ బ్యాక్ ఇస్తున్నారు. ఇక తాజాగా ఈ సినిమా గురించి మెగాస్టార్ చిరంజీవి ట్వీట్ చేశారు.

సంపుటి 1 సంచిక :158 ఎడిటర్: దాస శ్రీనివాస్ ప్రచురణ: హైదరాబాద్ శనివారం 11-01-2025 వెల: 5/రూ.

# దోమలు బాబోయ్.. దోమలు

## వణుకుతున్న ప్రజలు పట్టించుకోని అధికారులు



**శేరిలింగంపల్లి ప్రతినిధి, జనవరి 10 (డైలీ రిపోర్ట్):**

వర్షాకాలం ముగిసిపోయి చలికాలం కావడంతో పరిసరాలన్ని గడ్డి, చిన్న చిన్న మొక్కలతో పచ్చగా మారిపోయాయి. ధీంతో పాటే దోమలు కూడా విపరీతంగా పెరిగిపోయి మనుషుల మీద దండ యాత్ర చేస్తున్నాయి. వాటిని లార్వా దశలోనే నిర్మూలించాల్సిన అధికారులు పట్టించుకోకపోవడం తో అవి మరింతగా వృద్ధి చెందాయి. శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని చందానగర్ సర్కిల్ మియాపూర్ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలు, బస్తిల్లో దోమలు వీర విహారం చేస్తున్నాయని గ్రామస్తులు, కాలనీ వాసులు తెలిపారు. గత కొన్ని రోజులుగా దోమల బెడద ఎక్కువైందనీ, వీటి నిర్మూలనకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎన్ని సార్లు పిర్యాదు చేసినా వారు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతం లో పిర్యాదు చేయగా ఒకసారి రెండు సార్లు ఫాగింగ్ చేశారని, మళ్ళీ నాలుగైదు నెలలు గా ఒక్కసారి కూడా ఫాగింగ్ చేయడం లేదని వాపోతున్నారు.

### దోమల మందు పిచికారీ చేయాలి - గ్రామస్తులు

మక్త గ్రామం లో దోమల నివారణకు దోమల మందును పిచికారీ చేయాలనీ గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. వీధుల్లో, చెత్త వేసే ప్రాంతాల్లో, నీరు నిలువ ఉండే ప్రాంతాలు, చెరువు చుట్టూ దోమ నివారణకు స్ప్రే లు పిచికారీ చేయాలనీ కోరుతున్నారు. ఈ విషయమై అధికారులకు ఆన్ లైన్ ద్వారా పిర్యాదులు చేసినా ఎవ్వరు పట్టించుకోవడం లేదన్నారు.

### దోమల మందు పిచికారీ చేయాలి - గ్రామస్తులువైరల్ ఫీవర్ లు వచ్చే అవకాశం ఉంది

అసలే ప్రస్తుతం సాధారణంగా వైరల్ ఫీవర్ లు వస్తుంటాయి. పైగా దోమలు ఎక్కువవ్వడంతో డెంగ్యూ, మలేరియా వంటి ప్రాణాంతక వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని ప్రజలు భయపడుతున్నారు.గ్రామం లో, గ్రామం చుట్టూ పక్కలా చెత్త కుప్పలు, మురికి నీటి ప్రవాహాలు ఉండడంతో పాటు, పిచ్చి మొక్కలు కూడా విపరీతంగా పెరిగాయని ఇవన్నీ దోమలు పెరగడానికి కారణమాయ్యాయని, వీటిని తొలిగించాలని అధికారులను గ్రామస్తులు కోరుతున్నారు. ఫాగింగ్ తో పాటు, దోమల నివారణకు మందులను పిచికారీ చేయాలనీ వారు కోరుతున్నారు.

# శంకర్‌పల్లి - పటాన్‌చెరు మధ్య ఎలక్ట్రిక్ బస్సు ప్రారంభం

**శంకర్పల్లి జనవరి10 (డైలీ రిపోర్ట్):**

శంకర్‌పల్లి - పటాన్‌చెరు మధ్య ఎలక్ట్రిక్ బస్సు శుక్రవారం నుండి ప్రారంభమైందని కంట్రోలర్ గోపాల్ రెడ్డి తెలిపారు. కంట్రోలర్ మాట్లాడుతూ 518 నెంబర్ గల ఈ బస్సు ఉదయం గం. 8.00, 9.30, మధ్యాహ్నం 2.00, 4.00, సాయంత్రం 6:30 శంకర్‌పల్లి నుండి పటాన్‌చెరు బస్టాండుకు బయలుదేరుతుందని చెప్పారు. శంకర్‌పల్లి నుండి బుల్కాపూర్, మోకిల, కొండకల్, ఘనాపూర్ మీదుగా పటాన్‌చెరు చేరుతుందన్నారు. పట్టణ, మండల ప్రజలు, విద్యార్థులు, వ్యాపారస్తులు, ఉద్యోగులు, మహిళలు వినియోగించుకోవాలని ఆయన కోరారు.




# వంద శాతం ఇంటి పన్నులు వసూలు చేయాలి: మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్



**శంకర్పల్లి జనవరి10 (డైలీ రిపోర్ట్):**

శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలో 100% ఇంటి పన్నులు వసూలు చేయాలని కమిషనర్ శ్రీనివాస్ బిల్ కలెక్టర్లకు సూచించారు. శుక్రవారం కమిషనర్ సిబ్బందితో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించి, పట్టణ పారిశుద్ధ్య నిర్వహణకు, పట్టణ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

ప్రభుత్వ ఆదేశానుసారం ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల వెరిఫికేషన్ కొరకు మార్చ్ 31 చివరి తేదిగా నిర్ణయించబడింది అని కమిషనర్ చెప్పారు. కావున పట్టణ ప్రజలు పట్టణ పరిధిలో గల స్థలములకు ఎల్ఆర్ఎస్ దరఖాస్తు చేసుకున్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మార్చ్ 31 చివరి తేది అని, తదుపరి ప్రజలపై అధిక భారం పడే అవకాశం ఉన్నందున త్వరితగతిన ఎల్ఆర్ఎస్ వెరిఫికేషన్ చేయించుకొని ఎల్ఆర్ఎస్ ఆమోదం పొందగలరని తెలియజేశారు. కార్యక్రమంలో మేనేజర్ అంజన్ కుమార్, వార్డు ఆఫీసర్లు పాల్గొన్నారు.

# శబరిమలకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు



**శంకర్పల్లి జనవరి10 (డైలీ రిపోర్ట్):**

శంకర్‌పల్లి మున్సిపల్ పరిధి రెండవ వార్డు గణేష్ నగర్ కు చెందిన అయ్యప్ప స్వాములు శుక్రవారం 41 రోజులు దీక్ష పూర్తి చేసుకొని శబరిమలకు బయలుదేరారు. విఠలేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ఇరుముడులు కట్టుకున్నారు. అయ్యప్ప నామ స్మరణతో ఆలయం మారుమోగింది. శబరిమల బయలుదేరిన వారిలో ఉదయ్ మరియు సురేందర్ గురు స్వామి పాల్గొన్నారు.

# నందిగామ మున్సిపాలిటీకి మహర్దశ



పట్టణంలో అభివృద్ధే అజెండాగా ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పర్యటన
మౌలిక వసతులైన రహదారులు, తాగునీరు, వీధిదీపాలు, పారిశుధ్యంవంటి సమస్యలతో గత ఐదేళ్లలో తీవ్ర అవస్థలను ప్రజలు అనుభవించారుసుమారు కోటి రూపాయలతో పట్టణ అభివృద్ధి కి
అన్ని వార్డుల్లో మౌళిక వసతులు కల్పించడమే లక్ష్యంఅన్నారు
అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం : తంగిరాల సౌమ్య

**నందిగామ , జనవరి 10:(డైలీ రిపోర్ట్):**

నందిగామ మున్సిపాలిటీకి మహర్దశ పట్టనుంది. ఇందుకు సంబంధించి కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలను చేపట్టింది. ఈ ఆర్థిక సంవత్సరం నుంచి మున్సిపాలిటీల నిధులను సొంత ఖర్చులకే వినియోగించుకునే వెసులుబాటును కూటమి ప్రభుత్వం కల్పించింది. ఇకపై మున్సిపాలిటీల్లో పూర్తిస్థాయిలో వసతుల కల్పనపై దృష్టి సారించనున్నారు. నందిగామ పట్టణంలోని అన్ని వార్డులను అభివృద్ధి చేసేందుకు ఆరునెలల కాలంలోనే ఒక కోటి 70 లక్షలు మంచినీటి సరఫరాకు, ఒక కోటి 30 లక్షలు రోడ్లకు, కోటి రూపాయలు పారిశుద్ధ్య పనులకు నిధులు కేటాయించడం జరిగిందని ఏపీ విప్, ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య అన్నారు. శుక్రవారం పలు వార్డుల్లో బీటీ, సీసీ రోడ్లు మరియు ఆర్ సీ సీ డ్రైన్లు, మంచినీటి సరఫరాకు వాల్స్, పైప్ లైన్ల పునరుద్ధరణ వంటి సుమారు పది అభివృద్ధి పనులను జనరల్ మరియు 15వ ఆర్థిక సంఘం నిధులతో శంకుస్థాపన కార్యక్రమాలను కూటమి నేతలు, అధికారులతో కలసి చేపట్టారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ నందిగామ పట్టణంలోని అన్ని వార్డుల్లో మౌళిక వసతులు కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. తాగునీరు, డ్రైనేజీలు, సీసీరోడ్ల నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని తంగిరాల సౌమ్య మునిసిపల్ అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టాలని ఆదేశించారు. ఏ మున్సిపాలిటీ నిధులను ఆ ప్రాంతంలోనే అభివృద్ధి పనులకు వినియోగించుకునేలా కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని, దీంతో నందిగామ మున్సిపాలిటీ మరింతగా ఆర్థిక పరిపుష్టి సాధించే అవకాశం ఉందన్నారు.

## టాలీవుడ్ యాక్టర్ బిందు చంద్రమౌళికి (పుష్ప -2 ఫేమ్) మరకత శివాలయానికి ఆహ్వానం



**శంకర్పల్లి, జనవరి 10:(డైలీ రిపోర్ట్):**

శంకర్‌పల్లి మండల చందిప్ప గ్రామంలోని 11వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయానికి టాలీవుడ్ నటి (పుష్ప - 2 ఫేమ్) బిందు చంద్రమౌళిని ఆహ్వానించారు. ఆలయ ఆల్ ఇండియా ప్రచార కమిటీ చైర్మన్ దయాకర రాజు స్వామి శుక్రవారం నగరంలో నటిని మర్యాదపూర్వకంగా కలిసి స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు. అతి త్వరలో సమయం చూసుకొని శివాలయానికి వస్తానని నటి తెలిపినట్టు చైర్మన్ పేర్కొన్నారు.

## రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మొగిలి సునీత రావు చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్న రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతి భీమ్ భరత్

**శంకర్పల్లి, జనవరి 10:(డైలీ రిపోర్ట్):**



రంగారెడ్డి మహిళా అధ్యక్షురాలిగా శ్రీజ్యోతి బీమ్ భరత్ ఎన్నికయింది. శుక్రవారం గాంధీభవన్ లో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మొగిలి సునీతరావు చేతుల మీదుగా నియామకపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా శ్రీజ్యోతి మాట్లాడుతూ ఆల్ ఇండియా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు ఆల్కలాంబ, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీత రావు సహకారంతో పార్టీ పటిష్ఠతకు కృషి చేస్తానన్నారు.తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం పాటు పడతానన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుతూనే, మహిళా హక్కుల కోసం పనిచేస్తూ రాబోవు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి, పిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులకు, ఎమ్మెల్యేలకు, ఎంపీలకు, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# పాత వేంకటేశ్వరాలయంలో ఘనంగా ముక్కోటి ఏకాదశి

**సిద్దిపేట, డైలీ రిపోర్ట్ జనవరి 10**





సిద్దిపేట పారుపల్లి వీధిలోని శ్రీ వేంకటేశ్వర స్వామి సేవా సమితి వారి ఆధ్వర్యములో ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఉత్తర ద్వారా భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. ప్రత్యేక అలంకరణలో స్వామి వారు భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయ కమిటీ వారు భక్తులకు లడ్డూ , పులిహోర పంపిణీ చేశారు.ఈ సందర్భముగా ఆలయ అధ్యక్షులు మాంకాల నవీన్ , కుమార్ సమితి అధ్యక్షులు గంప శ్రీనివాస్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా శ్రీ వెంకటేశ్వర స్వామి సేవాసమితి ఏర్పాటు చేసుకొని అందులో గల సభ్యుల సహకారంతో ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా ఉత్తర ద్వారం ఏర్పాటు చేసి భక్తులకు ప్రత్యేక అలంకరణ దర్శనం ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేశారు. ఈ పర్వదినం రోజున ఆలయానికి ఉత్తర ద్వారం ద్వారా అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి సప్త ద్వారాల వెనుక ప్రత్యేక అలంకరణలో ఉన్న స్వామివారిని అదే సమయములో శ్రీ భూనీల సమేత లక్ష్మీ వేంకటేశ్వర స్వామి , గోదాదేవి అమ్మవారిని దర్శించుకున్నారు. వచ్చిన భక్తులందరికీ సమితి పక్షాన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమం భక్తుల ఆర్థిక సహకారముతో నిర్వహించాం అని వారికి వారి కుటుంబ సభ్యులకు ఆ స్వామి వారు ఆశీస్సులు ఎల్లవేళలల ఉండాలని కోరుకుంటూ సహకరించిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు

కార్యక్రమములో ఆలయ కమిటీ, సమితి కమిటీ పుల్లూరి శ్రీనివాస్, గంప కృష్ణమూర్తి అర్వపల్లి హరికిరణ్, రాజేంద్రప్రసాద్ మహేష్ వీరేశం రవి సత్యనారాయణ శివకుమార్ దామోదర్ సంతోష్ గౌరీ శంకర్ శ్రావణ్ కుమార్ రమేష్ మోనయ్య లక్ష్మణ్ ఆలయ ప్రధాన అర్చకులు కే నరసింహాచారి గార్లు, మహిళా గోష్టి సభ్యులు పాల్గొన్నారు

# అధికారులు చర్యలు తీసుకోవాలి - గణేష్ ముదిరాజ్



**శేరిలింగంపల్లి , డైలీ రిపోర్ట్ జనవరి 10**

దోమల నివారణకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని బిజెపి సీనియర్ నాయకులు గుండె గణేష్ ముదిరాజ్ తెలిపారు. ఇపుడు అసలే కొత్త కొత్త రోగాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, మరోసారి కరోనా లాంటి జబ్బులు వచ్చే అవకాశం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారని, వాటిని దృష్టిలో ఉంచుకొని అయినా మున్సిపల్ అధికారులు దోమల నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అయన కోరారు.

# మున్సిపల్ అధ్యక్షుడిగా కావేరి శ్రీధర్ ముదిరాజ్



**మేడ్చల్ , డైలీ రిపోర్ట్ జనవరి 10**

కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తకు పార్టీలో మంచి స్థానం లభిస్తుందని మేడ్చల్ జిల్లా రూరల్ అధ్యక్షుడు పట్లోళ్ల విక్రమ్ రెడ్డి అన్నారు. శుక్రవారం గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన కావేరి శ్రీధర్ ముదిరాజ్ ను విక్రమ్ రెడ్డి తన నివాసంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తను పార్టీ గుర్తిస్తుందన్నారు. నిత్యం ప్రజలలో ఉంటూ కేంద్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరిస్తూ భాజపా పార్టీ అభివృద్ధి కోసం పని చేసే వారికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. గత కొన్ని ఏళ్ళుగా భాజపా పార్టీ కోసం కావేరి శ్రీధర్ పని చేశారని గతంలో యువజన విభాగంలో జిల్లా జివెజైఎం అధికార ప్రతినిధి గా పనిచేసిన అనుభవం శ్రీధర్ కు ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ అమరం మోహన్ రెడ్డి, కౌన్సిలర్ అమరం సరస్వతీ, దొడ్ల మల్లికార్జున్, జిల్లా నాయకులు కృష్ణ గౌడ్, మాజీ అధ్యక్షుడు ఉషిగారి శ్రీనివాస్, రవీందర్ గౌడ్, వెంకటేష్ ముదిరాజ్ విక్రమ్, నవీన్, శ్రీకాంత్, భాను, నరేందర్, డేనియల్ తదితరులు పాల్గొన్నారు.

# డాకు మహారాజ్"కి సాలిడ్ బుకింగ్స్..

## నాకు నేనే మహారాజ్ ను అందుకే డాకు మహారాజ్ పెట్టాం :నందమూరి బాలకృష్ణ





**డైలీ రిపోర్ట్ న్యూస్ డెస్క్ జనవరి 10:**

గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ ఈ సంక్రాంతికి 'డాకు మహారాజ్' చిత్రం కోసం అభిమానులు ఎంతో ఈగర్‌గా వెయిట్ చేస్తున్నారు. అయితే ఈ మూవీ బ్లాక్ బస్టర్ దర్శకుడు బాబీ కొల్లి దర్శకత్వంలో రాబోతుండగా.. ఇందులో ప్రగ్యా జైస్వాల్, శ్రద్ధా శ్రీనాథ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. అయితే సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. అయితే ఈ మూవీ నుంచి ఎలాంటి అప్డేట్ వచ్చినా కొద్ది క్షణాల్లో వైరల్ అవుతున్నాయి. తాజాగా, 'డాకు మహారాజ్' రిలీజ్ ట్రైలర్ మేకర్స్ విడుదల చేశారు.

ఇందులో అడవిలో బాలయ్య విలన్స్‌ను చంపుతూ వైల్డ్ లుక్‌లో కనిపించగా.. బుల్లెట్స్, కత్తి పోట్లు పడినా ఆయన తట్టుకున్నారు మనిషి కాదు వైల్డ్ యానిమల్ అని చెప్పే మాస్ డైలాగ్స్ అదిరిపోయాయి. అలాగే హిందీలో రాయలసీమ నా అడ్డా.. ఎవరైనా చదవడంలో మాస్టర్స్ చేస్తారు కానీ.. నేను చంపడంలో మర్డర్స్‌లో చేశానంటూ బాలయ్య చెప్పిన పవర్ ఫుల్ డైలాగ్ అందరిలో గూస్ బంప్స్ తెప్పిస్తున్నాయి. చివరగా విలన్‌తో ఫోన్‌లో మాట్లాడుతూ నువ్వు అరిస్తే బార్కింగ్ నేను అరిస్తే సింహ గర్జన అని అనడంతో ట్రైలర్ ఎండ్ అయిపోయింది.




# గేమ్ ఛేంజర్ ఫస్ట్ డే కలెక్షన్స్ రికార్డు.. ఆ రెండు సినిమాలు ఔట్

**డైలీ రిపోర్ట్ న్యూస్ డెస్క్ జనవరి 10:**

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ నటించిన లేటెస్ట్ ఫిల్మ్ 'గేమ్ ఛేంజర్' బాక్సాఫీస్ దగ్గర కుమ్మేసింది. ఫస్ట్ డే ఊహించని వసూళ్లు సాధించింది. వరల్డ్ వైడ్‌గా ఏకంగా రూ. 186 కోట్ల గ్రాస్ వసూలు చేసినట్టుగా మేకర్స్ అఫీషియల్ పోస్టర్ రిలీజ్ చేశారు. మేకర్స్ రిలీజ్ చేసిన ఫస్ట్ డే పోస్టర్స్ పరంగా చూస్తే గేమ్ ఛేంజర్ మూవీ ఇండియన్ బాక్సాఫీస్ దగ్గర హెయెస్ట్ గ్రాస్ వసూలు చేసిన సినిమాల జాబితాలో నాలుగో స్థానంలో నిలిచింది. ఇప్పటి వరకు ఉన్న లెక్కల ప్రకారం రూ. 294 కోట్లతో మొదటి రోజు ఆల్ టైం రికార్డ్ క్రియేట్ చేసి టాప్ ప్లేస్‌లో నిలిచింది పుష్ప2.

దీంతో అప్పటి వరకు రూ. 223 కోట్లతో ఫస్ట్ ప్లేస్‌లో ఉన్న ఆర్ఆర్ఆర్ సెకండ్ ప్లేస్‌కి వెళ్లిపోయింది. ఇక రూ. 215 కోట్లతో మూడో స్థానంలో బాహుబలి 2 ఉండగా రూ. 191 కోట్లతో 'కల్కి' నాలుగో స్థానంలో ఉంది. ఆ తర్వాత సలార్ రూ. 178 కోట్లు, దేవర రూ. 172 కోట్లతో ఐదారు స్థానాల్లో ఉన్నాయి. ఇక ఇప్పుడు దేవర, సలార్ ఫస్ట్ డే కలెక్షన్స్ బ్రేక్ చేసి ఏకంగా రూ. 186 కోట్లు రాబట్టి టాప్ 4లో నలిచింది గేమ్ ఛేంజర్. దీంతో రచ్చ చేస్తున్నారు మెగా ఫ్యాన్స్. ఆర్ఆర్ఆర్ తర్వాత చరణ్ నుంచి వచ్చిన సినిమా కావడం, శంకర్ డైరెక్టర్ అవడంతో భారీ అంచనాల మధ్య జనవరి 10న గేమ్ ఛేంజర్ రిలీజ్ అవగా భారీగా అడ్వాన్స్ బుకింగ్స్ జరిగాయి. ప్రముఖ ఆన్‌లైన్ టికెట్ బుకింగ్ ప్లాట్‌ఫామ్ బుక్ మై షోలో ఏకంగా 1.3 మిలియన్ టికెట్లు అమ్ముడైపోయాయి. కేవలం తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా ఇతర రాష్ట్రాల్లోనూ ఈ సినిమా టికెట్లు భారీగా అమ్ముడవుతున్నాయి.